

# జీతప్రాశనం

ముక్కీరామ్

ఆడదాన్ని వయసూ, మగవాడ్ని జీతమూ ఎంత అని అడక్కూడదుట. ఎందుకో? -ఎందు కేమిటి, అడక్కూడదు. అంతే.

ఎక్కడయింది మా పెద్దవాళ్ళు ఏం అడి గారో ఏమో గాని, కాపురానికి వచ్చాక ఎప్పుడూ ఆవిణ్ణి నేను నీ కెన్నేళ్ళు? అని ఎప్పుడూ అడగలేదు.

అయినప్పుడు ఎప్పుడు నెల వచ్చేసరికల్లా నా భార్య నన్ను మీ జీతం ఎంతండీ? నిజం చెప్పండి అంటూ తరిచి తరిచి అడగటం ఎందుకూ ఏ నెల కా నెల జీతం రాగానే కవర్స్ అన్నీ పోస్టు సమాప్తిసంతోసహా ఇదిగో బేలన్సు అంటూ అప్పు సొప్పులన్నీ చెబుతూనే ఉంటా కదా, మళ్ళీ మళ్ళీ ఎందుకూ ఆ ప్రశ్న?—తనకు తెలీకుండా నేనేదో మాట్లాడుతున్నాననేగా దీని అర్థం?

మొన్ననోసారిలాగే నన్ను రొక్కాటించి అడిగే సరికి—అంత నా మాటమీద నమ్మకం లేకపోతే చూడు, పత్రికల్లో చాలామంది ప్రశ్నలకు సమాధానా లిస్తున్నారు పోనీ, వాళ్ళ నడిగి తెలుసుకో అన్నా

అనేటప్పటికి—నా మొగుడెవరో ఆయన గారి ఉద్యోగమెంతో, జీతమెంతో వాళ్ళకేం తెలుస్తుందీ నా మొహం? ఏ గొడవ తెలీకుండా వాళ్ళు మాత్రం సమాధానం ఏమిటిస్తారు?- అంటూ గొణుక్కుంది.

* *

ఇవాళ జీతాల రోజు. జీతపురాళ్ళు చేతిలో పడటానికి ముందుగా రివిన్యూ స్టాంపు అంటించి సంతకం పెట్టాలిగా?—స్టాంపు విలువ పది పైసలు చిల్లర లేక రూపాయిచ్చి తక్కినదిమ్మంటే, అందులో మళ్ళీ పది పైసలు తక్కువచేసి, ఎనభయ్యే ఉండంటూ చేతికిచ్చాడు క్యాషియరు.

* * *

జీతం పుచ్చుకునివతలికి వస్తూంటే, మా ఆఫీసుకి నీళ్ళుపోసే కుర్రది కనబడింది. తలకో పావలా ఇస్తే దానికో జీతం. ఏదో పాపం, ఇలా పొట్ట పోసుకుంటుందిలే. పోనీ, దానికో పావలా ఇద్దామని చూస్తే—ఐదు పైసలు చిల్లర లేక పోయింది. మూడు పదులు ముప్పయి దాని చేతిలో పడవేశా. అదో చిలక నవ్వు నవ్వేసి చెయ్యెత్తి దణ్ణం పెట్టింది.

నా కెందుకు నమస్కారం, అడుగో ఆ ఏడు కొండలవాడికి పెట్టు అంటూ గోడని వేలాడుతున్న వెంకటేశ్వరస్వామి పటం చూపించే.. ... సరికల్లా మా వెంకటేశ్వర్రావు ఎదురయ్యాడు. తీసుకున్నావా జీతం? అని పరామర్శించి, ఇదుగో ఒక్క పదియ్యి చెప్తానని, లేదు లేదంటూనా వినిపించుకోకుండా ఎగరేసుకుపోయాడు.. ..

* * *

లక్ష్మీ చంచల—ఆ మాట అక్షరాలా సార్థకమని పిస్తూందివాళ. సాయంత్రం ఇంటికి చేరుకునే దాకా అయినా ఈ లక్ష్మిని ఎలా కాపాడటమా అనే సమస్య పట్టుకుంది. అంతలోనే గుండేశ్వర్రావు ఏదో లిస్టులు పట్టుకు సిద్ధం. పిడో ఉద్ధరింపు గాడు. వరద రిలీఫ్‌ఫండ్‌కిగాను ఇదే ఆఖరికోతట. దీనికితోడు, ఆఫీసులో ఇద్దరు బ్రహ్మచారుల పెళ్ళిళ్ళు...మేం చేసుకుని బావుకుంటున్నా? చాలదూ?—అయినా ఒక్క నెల్లోనే ఇద్దరూ అఘోరించాలా?—ఈనెల ఒకడూ, వచ్చేనెల ఒకడూ ఏడవకూడదూ?—ఇద్దరికీ చెంతో డొనేషను ఇస్తూంటే చేతులు వణికాయి....

* * *

ఇహ ఇంటికి కదుల్దామా అనుకునేటంతలో యూనియన్ సెక్రటరీ వచ్చి, ధరనా కూచుని, ఏదో అచ్చున్నట్టు ఖరాగా పన్నెండు రూపాయిలూ పట్టుక పోయాడు.

సన్నివేశాలన్నీ ముగిసి పోయాయనుకుంటూ బయల్దేరా. మళ్ళీ ఒక శకునం ఎదురు—ఆఫీసర్స్ క్లబ్‌వాలా, బెనిఫిట—షో ఆట. బలే ట్రాజెడీ ఆట. నా పనే అసలు ట్రాజెడీగా వుంటే! మొహమాట పెట్టి కనీసపు టిక్కెట్ అని చెప్పి రెండు రూపాయలు కొట్టేశాడు.

* * *

జేబులో మిగిలున్న జీతపురాళ్ళు - బిక్కు బిక్కు మంటూ నాకేసి చూస్తున్నాయి.

దారిలోనే గుడి. నాలో ఇంకా దైవభక్తి చావ లేదు నెలకొక్కమాటు కదా అని, ఓ కొబ్బరికాయ కొట్టి అర్చన చేయించా. విపరీతమయిన ధరవరల దృష్ట్యా, మరొక్క పావలా ఎక్కువిమ్మన్నాడు పూజారి. దేవుడే మనుకుంటాడో అని బేరమాడలే!

సందు మళ్ళితే మా ఫామిలీ డాక్టర్‌గారి డిస్పెన్సరీ. తప్పించుకో వెళ్ళేని అయిటమ్ మళ్ళీ కొద్ది రోజుల్లోన ఏదో బకాయి అందదా? అనిచెప్పి సగం బాకీ చెల్లు పెట్టా.

వరసగా కిళ్ళీ కొట్టు, చిల్లర దుకాణం, కట్టెల అడితి, కాఫీ హోటలు, ఏక్కండరికీ తలో కాస్త ముట్టచెప్పి, పంచిపెట్టుకుంటూ వచ్చాక, ఒక సారి జేబులో చెయ్యి పెట్టి చూసుకున్నా. కాగితాల్లాంటివేం తగల్లే. అయినా—చిల్లరతో జేబు బరువుగానే వుంది.

* * *

మా ఆవిడకి ఉల్లిపాయ పకోడీలంటే ఇష్టం. కుర్ర వెధవకి స్వీటేగాని పనికిరాదు. పాపకింకా పళ్ళు రాలే. పిప్పరమెంటేగాని తినలేదు. ఈ మిగిలిన చిల్లర డబ్బుల్తో ఇన్ని వస్తువులూ వస్తాయా? అనుకుంటూ, ఎందాకా వచ్చానా అని చూసుకుంటూ గదా,—ఇంటిగుమ్మందాటి అల్లంతదూరం వచ్చేశా. ఇదిగో, ఇదుగో!—ఇదేంటండీ!! అని కేక. రక్కున ఆగి, వెనక్కి తిరిగా.

* * *

ఈజీతపురాళ్ళ వెనక ఇంత—మరో అంత బాగోతం వుంది కనక—నీ జీతమెంతా అని నన్ను మీరడక్కూడదు, నేన్చెప్ప కూడదు.